# సరుకుల విక్రయ చట్టము, 1930

(1930 లోని 3వ చట్టము)

(15 మార్చి, 1930)

సరుకుల విక్రయమునకు సంబంధించిన శాసనమును వివరించి, సవరించుటకైన చట్టము.

సరుకుల విక్రయమునకు సంబంధించిన శాసనమును వివరించి సవరించుట ఉపయుక్తమైనందున, ఇందు మూలముగా ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది :—

## అధ్యాయము—1

### ప్రారంభిక

సంగ్రహ నామము విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును సరుకుల విక్రయ చట్టము, 1930 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది 1930 జూలై 1వ దినమునుండి అమలులోనికి వచ్చును.

నిర్వచనములు

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,—

(1) "కొనుగోలుదారు" అనగా సరుకులను కొనిన లేక కొనుటకు కరారు చేసికొనిన వ్యక్తి అని అర్థము;

(2) "అందజేయుట" అనగా స్వాధీనమును ఒక వ్యక్తినుండి మరొక వ్యక్తికి స్వచ్ఛందముగా బదిలీ చేయుట అని అర్థము;

(3) సరుకులు ఏ స్థితిలో నున్నచో కొనుగోలుదారు వాటిని పుచ్చుకొనుటకు కాంట్రాక్టును బట్టి బద్ధుడై యుండునో ఆ స్థితిలో ఉన్నపుడు అవి అందజేయదగిన స్థితిలో ఉన్నవని చెప్పబడును;

(4) "సరుకులపై హక్కు కలిగించు దస్తావేజు" అను పదబంధ పరిధియందు వహన పత్రము డాకు వారంటు, భాండాగార పాలకుని సర్టిఫికేటు, వార్ఫుదారు సర్టిఫికేటు, రైల్వే రసీదు, సరుకులు అందజేయుటకు వారంటు లేక ఉత్తరువు, మరియు మామూలు వర్తక సరళిలో సరుకు స్వాధీనమునందు లేక వశములో ఉన్నదనుటకు రుజువుగ ఉపయోగింపబడెడుదైనను, (పీటీ వ్రాత ద్వారాగాని అందచేయుట ద్వారాగాని, ఒక దస్తావేజులో తెలుపబడిన సరుకులను బదిలీ జేయుటకు లేక తీసికొనుటకు ఆ దస్తావేజు స్వాధీనము కలిగియున్న వ్యక్తికి ప్రాధికారము నిచ్చునదైనను ప్రాధికారమునిచ్చునట్లు తాత్పర్యము నిచ్చునదైనను ఏదేని ఇతర దస్తావేజు చేరియుండును;

(5) "తప్పిదము" అనగా దోషయుక్త కార్యము, లేక వ్యతిక్రమము అని అర్థము;

(6) "భావి సరుకులు" అనగా విక్రయ కాంట్రాక్టు చేసికొనిన పిమ్మట విక్రయదారు వినిర్మాణము చేయవలసిన, ఉత్పత్తి చేయవలసిన లేక ఆర్జించవలసిన సరుకులు అని అర్థము;

(7) "సరుకులు" అనగా చర్యాయోగ్యమైన క్లెయిములు కానట్టియు డబ్బు కానట్టియు ప్రతి రకపు చరాస్తి అని అర్థము, ఈ పద పరిధి యందు స్టాకు మరియు వాటాలు, పెరుగుచున్న పైర్లు, గడ్డి, చేరియుండును. మరియు భూబద్ధమైయున్న, లేక భూమిలో భాగముగ ఏర్పడియున్న వస్తువులు, వాటి విక్రయమునకు పూర్వముగాని, విక్రయ కాంట్రాక్టును బట్టిగాని, వాటిని భూమినుండి వేరుచేయుటకు కరారు జరిగి యుండినయెడల, చేరియుండును.

(8) మామూలు వర్తక సరళిలో తన ఋణములను తీర్చుట మానివేసిన వ్యక్తి లేక ఋణములను తీర్చవలసిన సమయములో వాటిని తీర్చజాలని వ్యక్తి, అతడు దివాలా కార్యమును చేసినను చేయకున్నను "దివాలాదారు" అనబడును.

(9) "వాణిజ్య ఏజంటు" అనగా ఆచారగతమైన వర్తక సరళిలో వాణిజ్య ఏజంటుగా సరుకులను విక్రయించుటకు, లేక విక్రయమునకై సరుకులను రవాణా చేయుటకు. లేక సరుకులను కొనుటకు, లేక సరుకుల హామీ పై అప్పు సేకరించుటకు ప్రాధికారముగల వాణిజ్య ఏజంటు అని అర్థము;

(10) "మూల్యము" అనగా సరుకుల విక్రయమునకు ప్రతిఫలమగు డబ్బు అని అర్థము.

(11) "స్వామ్యము" అనగా సరుకులకు సంబంధించిన సాధారణ స్వామ్యము అని అర్థము; కేవల ప్రత్యేక

(12) **"సరుకుల నాణ్యత" అను పదబంధ పరిధియందు, వాటి యొక్క స్థితిగాని పరిస్థితిగాని చేరి యుండును;**

(13) "విక్రయదారు" అనగా సరుకులను విక్రయించు, లేక విక్రయించుటకు కరారు చేసికొను వ్యక్తి అని అర్థము;.

(14) "నిర్దిష్ట సరుకులు" అనగా విక్రయ కాంట్రాక్టు చేసికొనినప్పుడు, ఫలానివని గుర్తెరిగి పరస్పర అంగీకారము పొందిన సరుకులు అని అర్థము; మరియు

(15) ఈ చట్టములో ఉపయోగింపబడి నిర్వచింపబడక, భారత కాంట్రాక్టు చట్టము 1872 (1872 లోని 9వ చట్టము) లో నిర్వచింపబడిన పదములు ఆ చట్టములో వాటికిఈయబడిన అర్థమునే కలిగియుండును.

**1872లోని 9వ చట్టపు నిబంధనల వర్తింపు.**

3. భారత కాంట్రాక్టు చట్టము, 1872 (1872లోని 9వ చట్టము) యొక్క రద్దుచేయబడని నిబంధనలు ఈ చట్టమునందలి అభివ్యక్త నిబంధనలకు అసంగతముగ నున్నంతమేరకు తప్ప, సరుకుల విక్రయమునకు సంబంధించిన కాంట్రాక్టులకు వర్తించుచుండును.

## అధ్యాయము—II

### కాంట్రాక్టు ఏర్పాటు

### విక్రయ కాంట్రాక్టు

**విక్రయము విక్రయకరారు.**

4. (1) విక్రయదారు సరుకుల స్వామ్యమును కొంత మూల్యమునకు కొనుగోలుదారుకు బదిలీచేయు లేక బదిలీ చేయుటకు కరారు చేసికొను కాంట్రాక్టు సరుకుల విక్రయ కాంట్రాక్టు అనబడును. ఒక భాగాంశ సొంతదారుకు మరొక భాగాంశ సొంతదారుకు మధ్య విక్రయ కాంట్రాక్టు జరుగ వచ్చును.

(2) విక్రయ కాంట్రాక్టు బేషరతుగా గాని షరతు పూర్వకముగా గాని, ఉండవచ్చును.

(3) విక్రయ కాంట్రాక్టు క్రింద సరుకుల స్వామ్యమును విక్రయదారునుండి కొనుగోలుదారుకు బదిలీ చేసిన ఎడల ఆ కాంట్రాక్టు విక్రయము అనబడును, కాని, సరుకుల స్వామ్యము భావి కాలములోగాని, అనంతరవు నెరవేర్చవలసిన ఏదేని షరతుకు లోబడిగాని బదిలీ కావలసియున్న ఎడల ఆ కాంట్రాక్టు విక్రయకరారు అవబడును.

(4) ఆ కాలము గడిచినపుడు, లేక సరుకుల స్వామ్యము బదిలీ అగుటకు పూర్తి చేయవలసిన షరతులు పూర్తి చేయబడినపుడు విక్రయకరారు విక్రయమగును.

### కాంట్రాక్టు లాంచనములు

**విక్రయ కాంట్రాక్టు చేసి కొను పద్ధతి.**

5. (1) కొంత మూల్యమునకు సరుకులను కొనుగోలుచేయుదునని లేక విక్రయింతునని ప్రతిపాదనము చేయగా అట్టి ప్రతిపాదనము స్వీకరింపబడుటద్వారా విక్రయకాంట్రాక్టు జరుగును. సరుకులను వెంటనే అందజేయుటకై, లేక మూల్యమును వెంటనే చెల్లించుటకై లేక రెండింటికై గాని, సరుకులను కిస్తులలో అందజేయుటకై లేక మూల్యమును కిస్తులలో చెల్లించుటకైగాని అందజేయుటను లేక చెల్లించుటను, లేక ఈ రెండింటిని వాయిదా వేయుటకై గాని కాంట్రాక్టులో నిబంధనలు చేయవచ్చును.

(2) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము యొక్క నిబంధనలకు లోబడి, విక్రయ కాంట్రాక్టును వ్రాత మూలకముగా నైనను నోటిమాట ద్వారా నైనను, లేక భాగత: వ్రాతమూలకముగా నైనను భాగత: నోటి మాట ద్వారా నైనను చేసికొనవచ్చును, లేక పక్షకారుల నడవడినిబట్టి గర్భితముగా అది ఏర్పడవచ్చును.

### కాంట్రాకు విషయ—వస్తువు

**ప్రస్తుతముగల లేక భావి సరుకులు.**

6. (1) విక్రయ కాంట్రాక్టుకు సంబంధించినట్టి సరుకులు, విక్రయదారు స్వామ్యమునందుగాని అతని స్వాధీనము నందుగాని ప్రస్తుతము ఉన్న సరుకులు కావచ్చును, లేక భావి సరుకులు కావచ్చును.

(2) జరిగెడు లేక జరుగకపోయెడు ఒక అనిశ్చిత సంఘటనపై, విక్రయదారు సరుకులను ఆర్జించుట ఆధారపడి యున్నను, ఆ సరుకులను విక్రయించుటకు అతడు కాంట్రాక్టు చేసికొనవచ్చును.

(3) విక్రయదారు భావి సరుకులను ప్రస్తుతము విక్రయించుచున్నట్లు తాత్పర్యము నిచ్చు విక్రయ కాంట్రాక్టులు ఆ సురుకులను గురించిన విక్రయ కరారుగ అమలు అగును.

**కాంట్రాక్టు చేసికొనుటకు పూర్వమే సరుకులు నశించుట.**

7. నిర్దిష్ట సరుకుల విక్రయమునకై కాంట్రాక్టు జరిగి యున్నఎడల, ఆ కాంట్రాక్టు చేసికొనిన సమయమున విక్రయదారుకు ఎరుకలేకయే ఆ సరుకులు నశించి యుండినచో, లేక కాంట్రాక్టులో వివరించినట్టివి కాకుండునంతగా చెడిపోయి యుండినచో, ఆ కాంట్రాక్టు ప్రభావశూన్యమై పోవును.

*విక్రయించుటకుపూర్వం అయితే విక్రయ కరారు చేసికొనిన పిమ్మట, సరుకులు నశించుట.*

8. నిర్దిష్ట సరుకులను విక్రయించుటకై కరారు జరిగియుండి ఆ తరువాత, నష్టపూచీ కొనుగోలుదారుకు సంక్రమించుటకు పూర్వమే ఆ సరుకులు, విక్రయదారు గాని కొనుగోలుదారుగాని చేసిన తప్పిదమేదియు లేకుండనే, నశించి పోవునెడల లేక కరారులో వివరించినట్టివి కాకుండు నంతగా చెడిపోవునెడల, ఆ కరారు తద్విధముగా ప్రభావ శూన్యమై నదగును.

## మూల్యము

*మూల్య నిశ్చయము.*

9. (1) విక్రయకాంట్రాక్టులోని మూల్యమును ఆ కాంట్రాక్టుద్వారానే నియతము చేయవచ్చును, లేక తద్వారా అంగీకరింపబడిన రీతిలో నియతము చేయుటకై వదలివేయవచ్చును, లేక పక్షకారుల మధ్య జరుగు వ్యవహార సరళినిబట్టి నిర్ధారణ చేయవచ్చును.

(2) మూల్యమును పై నిబంధనల ప్రకారము నిర్ధారణ చేయని యెడల కొనుగోలుదారు యుక్తమైన మూల్యమును విక్రయదారుకు చెల్లించవలెను. యుక్తమైన మూల్యము ఎంత అనునది సంగతిని గురించిన ప్రశ్నయైన ఆయా కేసులలోని పరిస్థితులపై ఆధారపడి యుండును.

*వెలకట్టవలసియున్న మూల్యమునకు విక్రయించుటకై కరారు.*

10. (1) మూల్యమును ఒక యితర వ్యక్తి వెలగట్టుటనుబట్టి నియతము చేయవలెనను నిబంధనలపై సరుకులను విక్రయించుటకు కరారు జరిగియుండి, ఆ ఇతర వ్యక్తి అట్లు వెలగట్టజాలనియెడల, లేక వెలగట్టని యెడల ఆ కరారు ప్రభావశూన్య మైనదగును;

అయితే, ఆ సరుకులుగాని వాటిలో కొంత భాగముగాని కొనుగోలుదారుకు అందజేయబడి అతడు వాటిని వినియోగించుకొనినచో, కొనుగోలుదారు వాటికి యుక్తమైన మూల్యమును చెల్లించవలెను.

(2) విక్రయదారుగాని కొనుగోలుదారుగాని చేసిన తప్పిదమువలన అట్టి ఇతర వ్యక్తి అట్లు వెలగట్టలేక పోయినయెడల, తప్పిదము చేయని పక్షకారుడు తప్పిదము చేసిన పక్షకారునిపై నష్టపరిహారము కొరకు దావా వేయవచ్చును.

## షరతులు మరియు వారంటీలు

*గడువును గూర్చిన ఉపబంధనలు.*

11. కాంట్రాక్టు నిబంధనలను బట్టి వేరు ఉద్దేశము గోచరించిననేతప్ప చెల్లింపు గడువును గూర్చిన ఉపబంధనలను విక్రయ కాంట్రాక్టు యొక్క ముఖ్యాంశమైనట్లు భావించరాదు. గడువును గూర్చిన ఏదేని ఇతర ఉపబంధన కాంట్రాక్టు యొక్క ముఖ్యాంశముగునా కాదా అనునది, కాంట్రాక్టు నిబంధనలపై ఆధారపడియుండును.

*షరతు మరియు వారంటీ.*

12. (1) విక్రయ కాంట్రాక్టుకు సంబంధించిన సరుకులను గురించిన అందలి ఉపబంధన షరతు కావచ్చును, లేక వారంటీ కావచ్చును.

(2) కాంట్రాక్టు యొక్క ముఖ్య ప్రయోజనమునకు ఆవశ్యకమైన ఉపబంధన షరతుఅగును. షరతు యొక్క భంగము వలన ఆ కాంట్రాక్టును త్రోసిపుచ్చినటుల పరిగణించు హక్కుఉత్పన్నమగును.

(3) కాంట్రాక్టు యొక్క ముఖ్య ప్రయోజనమునకు అనుషంగికమైన ఉపబంధన వారంటీ అగును. వారంటీ యొక్క భంగము వలన సరుకులను తీసికొన నిరాకరించుటకును కాంట్రాక్టును త్రోసిపుచ్చినటుల పరిగణించుటకును హక్కుఉండదు. కాని నష్టపరిహార మును క్లెయిము చేయుటకు హక్కు ఉత్పన్నమగును.

(4) విక్రయ కాంట్రాక్టులోనిఏదేని ఉపబంధన షరతా లేక వారంటీయా అను విషయము, ప్రతి కేసులోను కాంటాక్టు యొక్క అన్వయముపై ఆధారపడి యుండును. ఒక ఉపబంధనను కాంట్రాక్టులో వారంటీ అని చెప్పినప్పటికినీ అది షరతు కావచ్చును.

*షరతును వారంటీగా ఎప్పుడు పరిగణించవచ్చును.*

13. (1) విక్రయదారు నెరవేర్చవలసిన ఏదేని షరతుకు విక్రయ కాంట్రాక్టు లోబడియున్న యెడల, కొనుగోలుదారు ఆ షరతును వదులుకొనవచ్చును, లేక ఆ షరతుయొక్క భంగమును కాంట్రాక్టు త్రోసిపుచ్చబడినట్లు పరిగణించుటకైన ఆధారముగ గాక వారంటీ భంగముగ ఎన్నిక చేయవచ్చును.

(2) విక్రయ కాంట్రాక్టు విభజింప వీలులేనిదైయుండి కొనుగోలుదారు సరుకునంతయు గాని వాటిలో కొంతభాగమును గాని స్వీకరించియుండినయెడల, విక్రయదారు నెరవేర్చవలసిన ఏదేని షరతుయొక్క భంగమును, కాంట్రాక్టులో అభివ్యక్తముగా గాని గర్భితముగా గాని నిబంధన అట్లు ఉన్ననేతప్ప, సరుకులను తీసికొన నిరాకరించి కాంట్రాక్టును త్రోసిపుచ్చినటుల పరిగణించుటకు ఆధారముగ గాక వారంటీ భంగముగ మాత్రమే పరిగణించవచ్చును.

(3) ఏదేని షరతును లేక వారంటీని అసాధ్యమను కారణమున గాని, వేరు కారణమునగాని, నెరవేర్చకపోవుట శాసనమును బట్టి క్షమార్హమైనపుడు ఆ షరతుకు లేక వారంటీ కి ఈ పరిచ్ఛేదములోని దేదియు వర్తించదు.

14. కాంట్రాక్టుయొక్క పరిస్థితులనుబట్టి వేరుఉద్దేశము గోచరించిననేతప్ప, విక్రయ కాంట్రాక్టులో — *హక్కు,మూలము మొదలగువాటిని గూర్చి గర్భిత మైన బాధ్యత.*

(ఏ) విక్రయము విషయమున ఆ సరుకులను విక్రయించు హక్కు విక్రయదారుకు ఉన్నదనియు, విక్రయ కరారు విషయమున స్వామ్యము బదిలీ కావలసిన సమయమున సరుకులను విక్రయించు హక్కు అతనికి ఉండుననియు, గర్భితమైన షరతు ఉండును.

(బీ) కొనుగోలుదారు సరుకులను నిరాటంకముగా తన స్వాధీనమునందు ఉంచుకొని అనుభవించవచ్చునని గర్భితమైన వారంటీ ఉండును.

(సీ) కాంట్రాక్టు చేసికొనుటకు పూర్వముగాని కాంట్రాక్టు చేసికొన్నపుడు గాని కొనుగోలుదారుకు వెల్లడించని, లేక అతనికి తెలిసియుండని ఎట్టి ప్రభారము గాని అభి భారము గాని సరుకులపై అన్య వ్యక్తి పక్షమున లేదని గర్భితమైన వారంటీ ఉండును.

15. సరుకుల వివరములుతెలిపి విక్రయించుటకు కాంట్రాక్టు చేసికొనిన యెడల, సరుకులు ఆ వివరముల ప్రకారము ఉండవలెనని గర్భితమైన షరతు ఉండును. నమూనా చూపించి వివరములుతెలిపి చేసిన విక్రయమయినచో, సరుకులు వివరముల ప్రకారము లేనిచో,సరుకులలో అధికాంశము నమూనా ప్రకారము ఉన్నంత మాత్రమున సరిపోదు. *వివరములు తెలిపి విక్రయించుట.*

16. ఈ చట్టము యొక్క నిబంధనలకును, తత్సమయమున అమలు నందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలకును లోబడి, ఈ క్రింద తెలిపిన సందర్భములలో తప్ప, విక్రయ కాంట్రాక్టు క్రింద సరఫరా చేయబడిన సరుకుల నాణ్యతను గురించి గాని, అవి ఏదేని ప్రత్యేక ప్రయోజనమునకై ఉపయోగ పడుననిగాని, గర్భితమైన వారంటీ, లేదా షరతు ఏదియు ఉండదు:— *నాణ్యతను, లేక ఉపయోగ పడుటను గూర్చి గర్భితమైన షరతులు.*

(1) కొనుగోలుదారు విక్రయదారు యొక్క కౌశలమును, లేక వివేచనా శక్తిని నమ్ముకొని యున్నట్లు విక్రయదారుకు స్పష్టమగునట్లుగా, ఏ ప్రత్యేక ప్రయోజనము కొరకు ఆ సరుకులు కావలసియున్నవో అభివ్యక్తముగ గాని గర్భితముగ గాని, అతనికి తెలియపరచియుండి, ఆ సరుకులు విక్రయదారుయొక్క వర్తక సరళిలో (అతడు వినిర్మాత లేక ఉత్పత్తిదారు అయినను, కాకున్నను)అతడు సరఫరాచేయు రకపు సరుకులైయున్న యెడల—ఆ సరుకులుఆట్టి ప్రయోజనము కొరకు సరిగా ఉపయోగ పడునవై యుండవలెనను షరతు గర్భితమై యుండును:

అయితే, పేటెంటు పేరుతోగాని ఇతర వ్యాపారనామముతో గాని ఒక నిర్దిష్ట వస్తువును విక్రయించుటకైన కాంట్రాక్టు విషయములో ఆ వస్తువు ఏదేని ప్రత్యేక ప్రయోజనముకొరకు ఉపయోగపడునను షరతు ఏదియు గర్భితమై యుండదు.

(2) ఒక రకపు సరుకుల వ్యాపారము చేయు విక్రయదారు నుండి (అతడు వినిర్మాత, లేక, ఉత్పత్తిదారు అయినను కాకున్నను) ఆ రకపు సరుకులు కొనబడిన యెడల, ఆ సరుకులు విక్రయ యోగ్యమైన నాణ్యత గలవిగా ఉండవలెనను షరతు గర్భితమై యుండును:

అయితే, కొనుగోలుదారు ఆ సరుకులను పరీక్షించినచో అట్టి పరీక్షవలన బయల్పడెడి లోపములను గూర్చి గర్భితమైన షరతు ఏదియు ఉండదు.

(3) వర్తకపు వాడుకల వలన నాణ్యతను గురించి గాని, ఒక ప్రత్యేక ప్రయోజనమునకై ఉపయోగపడునని గాని గర్భితమైన వారంటీ లేక షరతు చేరియుండవచ్చును.

(4) అభివ్యక్తమైన వారంటీ లేక షరతు, ఈ చట్టము ద్వారా గర్భితమై యున్న ఏదేని వారంటీకి లేక షరతుకు అసంగతముగ నున్ననే తప్ప, అట్టి గర్భితమైన వారంటీని లేక షరతును పోగొట్టదు.

17. (1) నమూనాచూపిచేయు విక్రయమని అభివ్యక్తమైన లేక గర్భితమైన నిబంధన విక్రయ కాంట్రాక్టులో ఉన్నయెడల, ఆ విక్రయకాంట్రాక్టు నమూనాచూపి విక్రయించుటకైన కాంట్రాక్టు అగును. *నమూనాచూపి విక్రయించుట.*

(2) నమూనాచూపిచేయు విక్రయ కాంట్రాక్టులో —

(ఏ) అధికాంశపు సరుకు నాణ్యత నమూనా ప్రకారము ఉండవలెననియు;

(బీ) అధికాంశపు సరుకును నమూనాతో పోల్చి చూచుకొనుటకు కొనుగోలుదారుకు యుక్తమైన అవకాశము ఉండవలెననియు

(సీ) విక్రయ యోగ్యత లేకుండా చేయునట్టిదై యుక్తమైనట్లు పరీక్షించినను నమూనాయందు కాన్పించనట్టి లోపమేదియు సరుకులలో ఉండదనియు:—

గర్భితమైన షరతులు ఉండును.

# అధ్యాయము—3

## కాం(ట్రాక్టు (పభావము

### వి(కయదారు నుండి కొనుగోలుదారుకు స్వామ్యము బదలీయగుట

**సరుకులను నిశ్చయించ వలసి యుండుట.**

18. అనిశ్చిత సరుకులను వి(కయించుటకై కాం(ట్రాక్టు జరిగిన యెడల, ఆసరుకులు ఫలానివని నిశ్చయించిననే తప్ప మరియు అంతవరకు, ఆ సరుకుల స్వామ్యమేదియు కొనుగోలుదారుకు బదిలీ కాదు.

**స్వామ్యము ఎపుడు బదిలీ కావలెనని ఉద్దేశింపబడినదో అపుడే బదిలీ అగును.**

19. (1) నిర్దిష్టమైన లేక నిశ్చితమైన సరుకులను వి(కయించుటకై కాం(ట్రాక్టు జరిగిన యెడల కాం(ట్రాక్టు పక్షకారుల ఉద్దేశము(పకారము, వాటి స్వామ్యము ఎపుడు బదిలీ కావలెనో అపుడే అది కొనుగోలుదారుకు బదిలీ అగును.

(2) పక్షకారుల ఉద్దేశమును నిశ్చయించుటకు, కాం(ట్రాక్టు నిబంధనలను, పక్షకారుల నడవడిని, కేసు పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

(3) వేరు ఉద్దేశము గోచరించిననే తప్ప, 20 నుండి 24 వరకు గల పరిచ్ఛేదములలోని నియమములు, సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ కావలసిన సమయమును గురించి పక్షకారుల ఉద్దేశమును నిశ్చయించు నియమములై యుండును.

**అందజేయదగిన స్థితిలో ఉన్న నిర్దిష్టసరుకులు.**

20. అందజేయదగిన స్థితిలో ఉన్న నిర్దిష్ట సరుకులను వి(కయించుటకై బేషరుతుగా కాం(ట్రాక్టు జరిగిన యెడల, కాం(ట్రాకు చేసికొనినపుడే సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అగును; మూల్యము చెల్లించవలసిన సమయము గాని, సరుకులను అందజేయవలసిన సమయముగాని, ఈ రెండును గాని, వాయిదా వేయబడినవనునది ముఖ్యముకాదు.

**నిర్దిష్ట సరుకులను అందజేయదగు స్థితిలో పెట్టవలసియుండుట.**

21. నిర్దిష్ట సరుకులను వి(కయించుటకై కాం(ట్రాక్టు జరిగి యుండి, సరుకులను అందజేయదగిన స్థితిలో పెట్టుటకై వి(కయదారు వాటి విషయమున ఏదేని పనిని చేయవలసియున్న యెడల, అట్టి పని చేయబడి కొనుగోలు దారుకు దానిని గూర్చి తెలియువరకు స్వామ్యము బదిలీ కాదు.

**నిర్దిష్టసరుకుల మూల్యమును నిశ్చయించుటకుగాను వి(కయ దారు ఏదేని చేయవలసి యున్నప్పుడు, అందజేయదగు స్థితిలోనున్న నిర్దిష్ట సరుకులు.**

22. అందజేయదగిన స్థితిలోనున్న నిర్దిష్ట సరుకులను వి(కయించుటకై కాం(ట్రాక్టు జరిగియుండి, మూల్యమును నిశ్చయించు నిమిత్తమై వి(కయదారు వాటిని తూచవలసి, కొలవవలసి, పరీక్షించవలసి, లేక వాటికి సంబంధించి ఏదేని ఇతర కార్యమును గాని పనిని గాని చేయవలసియున్నయెడల, అట్టి కార్యము, లేక పని చేయబడి కొనుగోలు దారుకు దానిని గూర్చి తెలియువరకు స్వామ్యము బదిలీకాదు.

**అనిశ్చిత సరుకుల వి(కయము మరియు వాటి వినియోగము.**

23. (1) అనిశ్చిత సరుకులను లేక భావిసరుకులను వివరములను తెలిపివి(కయించుటకై కాం(ట్రాక్టు జరిగియుండి, అందజేయ దగిన స్థితిలో ఆ వివరముల(పకారము ఉన్నట్టి సరుకులను, కొనుగోలుదారు అనుమతితో వి(కయదారుగాని, వి(కయదారు అనుమతితో కొనుగోలుదారు గాని, కాం(ట్రాక్టుకై బేషరుతుగ వినియోగించిన యెడల, ఆవెంటనే ఆ సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అగును. అట్టి అనుమతిఅభివ్యక్తమైనదిగానైనను గర్భితమైనదిగానైనను ఉండ వచ్చును, వినియోగింపబడుటకు పూర్వముగాని, వినియోగింప బడిన పిమ్మటగాని ఆ అనుమతిని ఈయవచ్చును.

**వాహకునకు అంద జేయుట.**

(2) వి(కయదారు, కాం(ట్రాక్టుననుసరించి సరుకులను కొనుగోలుదారుకుగాని, కొనుగోలుదారుకు పంపు నిమిత్తమై (కొనుగోలుదారు పేర్కొనినవాడైనను కాకున్నను) ఒక వాహకునకు లేదా ఇతర బెయిలీకి గాని అందజేసి యుండి, వాటిని వ్యయనము చేయు హక్కును తానేఉంచుకొనియుండని యెడల అతడు ఆ సరుకులను కాం(ట్రాక్టుకై బేషరతుగ వినియోగించినట్లు భావింపబడును.

**ఆమోదమునకై లేక "వి(కయము లేదా వాపసు పై" పంపబడిన సరుకులు.**

24. సరుకులను ఆమోదమునకై, లేక " వి(కయము లేదా వాపసు పై " లేక అటువంటి ఇతర నిబంధనలపై కొనుగోలుదారుకు అందజేసినపుడు,—

(ఏ) కొనుగోలుదారు తన ఆమోదమును లేదా స్వీకారమును వి(కయదారుకు తెలియజేసినప్పుడు లేక, ఆ వ్యవహారమును అంగీకరించుచు ఏదేని ఇతర కార్యమును చేసినప్పుడు.,

(బీ) కొనుగోలుదారు తన ఆమోదమును గాని, స్వీకారమునుగాని, వి(కయదారుకు తెలియజేయకుండ సరుకులను తీసికొన విరాకరించినట్లు నోటీసు ఇవ్వకనే వాటిని ఉంచుకొనినచో అప్పుడు సరుకులను వాపసు

చేయుటకై నియతమైన గడువు ఏదైన ఉన్నచో, ఆ గడువు ముగియు గానే, నియతమైన గడువేదియు లేనిచో యుక్తమైన గడువు పూర్తికాగానే,

ఆ సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అగును.

25. (1) నిర్దిష్ట సరుకుల విక్రయమునకై కాంట్రాక్టు జరిగినయెడల, లేక కాంట్రాక్టు కొరకు సరుకులను ఆ తదుపరి వినియోగించిన యెడల, కొన్ని షరతులు నెరవేరునంతవరకు, విక్రయదారు, కాంట్రాక్టు నిబంధనలను బట్టిగాని వినియోగపు నిబంధనలనుబట్టిగాని, ఆ సరుకులను వ్యయనము చేయు హక్కును తానే ఉంచుకొనవచ్చును. అట్టి సందర్భములో, కొనుగోలుదారుకుగాని, కొనుగోలుదారుకు పంపు నిమిత్తమై వాహకునకు, లేదా ఇతర ఉపనిహితునికి (బెయిలీకి) గాని సరుకులను అందజేసినప్పటికిని, విక్రయదారు విధించిన షరతులు నెరవేరునంతవరకు సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీకాదు. వ్యయనము చేయు హక్కును ఉంచుకొనుట.

(2) సరుకులు ఓడలో ఎక్కించబడియుండి, లేక రైలు ద్వారా కొనిపోబడుటకై రైల్వే పాలక వర్గమునకు అందజేయబడి యుండి, సరుకుల వహనపత్రమునుబట్టి గాని, సందర్భానుసారముగ రైల్వే రసీదును బట్టిగాని విక్రయదారు యొక్క, లేక అతని ఏజెంటుయొక్క ఉత్తరువు ప్రకారము సరుకులు అందజేయబడవలసి యున్నయెడల విక్రయదారు వ్యయనము చేయు హక్కును తానే ఉంచు కొనియున్నట్లు ప్రథమ దృష్ట్యా భావింపబడును.

(3) సరుకుల విక్రయదారు సరుకుల మూల్యము కొరకై కొనుగోలుదారుపై వినిమయపత్రమును వ్రాసి ఆ వినిమయ పత్రమును స్వీకరించుటకు గాను, లేక దానిని చెల్లించుటకుగాను ఆ వినిమయ పత్రమును, దానితోపాటు, సరుకుల వహన పత్రమునుగాని, సందర్భానుసారముగ రైల్వే రసీదునుగాని కొనుగోలుదారుకు పంపునెడల, ఆ వినిమయ పత్రమును ఆదరించనిచో కొనుగోలుదారు ఆ వహనపత్రమును లేక, రైల్వే రసీదును వాపసు చేయవలసియుండును; అతడు ఆ వహన పత్రమును లేక రైల్వే రసీదును తన వద్దనే అక్రమముగా ఉంచుకొనినచో సరుకుల స్వామ్యము అతనికి బదిలీకాదు.

విశదీకరణము:— ఈ పరిచ్ఛేదములో, "రైల్వే" మరియు "రైల్వే పాలకవర్గము" అనుపదములు, భారత రైల్వేల చట్టము, 1890 (1890 లోని 9వ చట్టము) క్రింద వాటికి ఈయబడిన అర్థములనే కలిగి ఉండును.

26. అన్యథా కరారు చేసికొని యుండిననే తప్ప, సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అగువరకు, సరుకులను గురించిన నష్టపూచీ విక్రయదారుదే అయి యుండును. కాని సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అయినప్పుడు, అతనికి ఆ సరుకులు అందజేయబడినను, అందజేయబడకున్నను వాటిని గురించిన నష్టపూచీ కొనుగోలు దారుదే అయి యుండును: ప్రథమదృష్ట్యా నష్టపూచీ స్వామ్యముతో బదిలీ అగును.

అయితే, కొనుగోలుదారు యొక్క లేక విక్రయదారుయొక్క తప్పిదము వలన అందజేయుటలో జాప్యము జరిగిన యెడల, అట్టి తప్పిదము లేనిచో జరుగకుండెడి నష్టము విషయమున సరుకులను గురించిన నష్టపూచీ ఆ తప్పిదము చేసిన పక్షకారునిదై యుండును:

అంతేకాక, ఇతర పక్షకారునియొక్క సరుకులకు బెయిలీగ విక్రయదారుకు గాని కొనుగోలుదారుకు గాని ఉండు కర్తవ్యములకును, బాధ్యతలకును ఈ పరిచ్ఛేదములోనిదేదియు భంగము కలిగించదు.

<u>హక్కు మూలము యొక్క బదలాయింపు</u>

27. ఈ చట్టము యొక్కయు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్కయు నిబంధనలకు లోబడి, సరుకులకు సొంతదారు కానట్టి వ్యక్తి సొంతదారునుండి ప్రాధికారము పొందకుండ లేక అతని సమ్మతి లేకుండ సరుకులను విక్రయించిన యెడల, ఆ సరుకుల సొంతదారు తన నడవడివలన విక్రయదారుకు విక్రయించుటకు ప్రాధికారము లేదనుటకు వీలుకలిగించిననేతప్ప ఆ సరుకులపై విక్రయదారుకుగల హక్కుమూలము కంటె శ్రేష్ఠమైన హక్కుమూలము కొనుగోలుదారుకు లభించదు: సొంతదారు కానట్టి వ్యక్తిచే విక్రయము.

అయితే, సరుకులుగాని సరుకులపై హక్కు కలిగించు దస్తావేజు గాని సొంతదారు సమ్మతితో వాణిజ్య ఏజంటు యొక్క స్వాధీనమునందున్న యెడల వాణిజ్య ఏజంటుగా వ్యవహరించుచు మామూలు వర్తక సరళిలో అతడు చేయు ఏ విక్రయమైనను, ఆ విక్రయము చేయుటకు సరుకుల సొంతదారు అతనికి అభివ్యక్తముగ ప్రాధికారము ఇచ్చియుండిన ఎట్లో అట్లే చెల్లునదై యుండును:

అయితే, కొనుగోలుదారు సద్భావముతో వ్యవహరించి యుండవలెను, మరియు (విక్రయ కాంట్రాక్టు జరిగినప్పుడు) అతనికి విక్రయప్రాధికారము విక్రయదారుకు లేదని, కొనుగోలుదారుకు నోటీసు ఉండరాదు.

28. సరుకుల సంయుక్త సొంతదారు లనేకమందిలో ఒకరికి మాత్రమే తోటి సొంతదారుల అనుజ్ఞతో ఆ సరుకుల స్వాధీనము ఉన్నచో, అట్టి సంయుక్త సొంతదారుకు విక్రయ ప్రాధికారము లేదని విక్రయ కాంట్రాక్టు జరిగిన సమయమున నోటీసు లేకుండ ఆ సరుకులను అతని నుండి సద్భావముతో కొనిన ఏ వ్యక్తికైనను ఆ సరుకుల స్వామ్యము సంయుక్త సొంతదారులలో ఒకరు విక్రయించుట.

*ప్రభావ శూన్య కరణీయ కాంట్రాక్టు క్రింద స్వాధీనము కలిగియున్న వ్యక్తిచే విక్రయము*

29. సరుకుల విక్రయదారు భారత కాంట్రాక్టు చట్టము, 1872 (1872లోని 9వ చట్టము) యొక్క 19 లేక 19ఏ పరిచ్ఛేదముక్రింద ప్రభావ శూన్యకరణీయ కాంట్రాక్టుక్రింద ఆ సరుకు స్వాధీనమున పొందియుండి విక్రయము జరుగు సమయమున కాంట్రాక్టు త్రోసివేయబడక యుండి నప్పుడు, కొనుగోలుదారు సద్భావముతో విక్రయదారుయొక్క హక్కుమూలమునందలి లోపమును గూర్చి నోటీసులేకుండ సరుకులను కొనియుండినయెడల వాటికి సక్రమమైన హక్కుమూలము అతనికి లభించును.

*విక్రయము జరిగిన పిమ్మట విక్రయదారు గాని, కొనుగోలు దారు గాని స్వాధీనమును కలిగి యుండుట.*

30. (1) ఒక వ్యక్తి సరుకులను విక్రయించియు, ఆ సరుకులను, లేక ఆ సరుకులపై హక్కు కలిగించు దస్తావేజులను తన స్వాధీనమునందే యుంచుకొని యుండి లేదా కలిగియుండి, ఆ వ్యక్తిగాని అతని తరపున వ్యవహరించుచున్న వాణిజ్య ఏజంటుగాని, ఏదేని విక్రయము, కుదువ, లేక ఇతర వ్యయనముక్రింద, ఆ సరుకులను లేక హక్కు కలిగించు దస్తావేజులను, వాటిని సద్భావముతోను అంతకుపూర్వము చేయబడిన విక్రయమునుగూర్చి నోటీసు లేకుండను స్వీకరించు ఎవరేని వ్యక్తికి అందజేసిన లేక బదిలీ చేసిన ఎడల ఆ అందజేయుట లేక బదిలీ చేయుట బదిలీచేసిన వ్యక్తికి అట్లు చేయుటకు సరుకుల సొంతదారు అభివ్యక్తముగ ప్రాధికారము ఇచ్చియున్న ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

(2) ఒక వ్యక్తి సరుకులను కొనుగోలు చేసి లేక కొనుటకు కరారు చేసికొని విక్రయదారు సమ్మతితో ఆ సరుకుల లేక ఆ సరుకులపై హక్కు కలిగించు దస్తావేజుల స్వాధీనమును పొందియుండి ఆ వ్యక్తిగాని అతని తరపున వ్యవహరించుచున్న వాణిజ్య ఏజెంటుగాని, ఏదేని విక్రయము, కుదువ, లేక ఇతర వ్యయనము క్రింది ఆ సరుకులను, లేక హక్కు కలిగించు దస్తావేజులను వాటిని సద్భావముతోను ఆ సరుకుల విషయమున మొదటి విక్రయదారుకున్న ఏదేని ధారణాధికారము లేక ఇతర హక్కులను గూర్చి నోటీసు లేకుండను స్వీకరించు ఎవరేని వ్యక్తికి అందజేసిన లేక బదిలీ చేసిన యెడల, ఆ అందజేయుట లేక బదిలీ చేయుట, అట్టి ధారణాధికారము లేక హక్కు లేకుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

## అధ్యాయము— 4

### కాంట్రాక్టు నిర్వర్తనము

*విక్రయదారు యొక్కయు కొనుగోలుదారు యొక్కయు కర్తవ్యములు.*

31. విక్రయ కాంట్రాక్టు నిబంధనల ననుసరించి సరుకులను అందజేయుట విక్రయదారుయొక్కయు వాటిని స్వీకరించి వాటికి మూల్యమును చెల్లించుట కొనుగోలుదారు యొక్కయు కర్తవ్యమై యుండును.

*చెల్లించుట, అందజేయుట అనునవి ఏకకాలమున పూర్తి చేయవలసిన షరతులు.*

32. అన్యథా కరారు చేసికొని యుండిననే తప్ప, సరుకులను అందజేయుట, వాటి మూల్యమును చెల్లించుట అనునవి ఏక కాలమున పూర్తి చేయవలసిన షరతులై యుండును. అనగా, మూల్యమును పొందగనే సరుకులను కొనుగోలుదారుకు స్వాధినము చేయుటకు విక్రయదారు సిద్ధముగను, సుముఖముగను ఉండవలెను, మరియు సరుకుల స్వాధినమును పొందగనే మూల్యము చెల్లించుటకు కొనుగోలుదారు సిద్ధముగను, సుముఖముగను ఉండవలెను.

*అందజేయుట*

33. విక్రయించిన సరుకులను పక్షకారుల కరారు ప్రకారము అందజేసినట్లు ఎంచవలసియుండు పనిని చేసిగాని, సరుకులను కొనుగోలుదారుకు, లేక అతని తరపున సరుకులనుంచుకొనుటకు ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తికి స్వాధినపరచునట్టి ఏదేని పనిని చేసిగాని, సరుపకులను అందజేయవచ్చును.

*కొంతభాగమును అందజేయుట వలన ప్రభావము*

34. సరుకుల స్వామ్యము బదిలీ అగు నిమిత్తము, ఆ సరుకును అంతనూ అందజేయుటలో ఒక భాగముగా కొంత సరుకును అందజేయుటవలన ఆ సరుకు నంతటినీ అందజేసిన ప్రభావమే ఉండును, కాని సరుకు అంతటినుండి కొంత భాగమును వేరు చేయవలెనను ఉద్దేశముతో ఆ భాగమును అందజేయుట వలన మిగిలిన వాటిని అందజేసినట్లు కాదు.

*అందజేయుమని కొనుగోలుదారు కోర వలసియుండుట.*

35. అభివ్యక్తముగ కాంట్రాక్టు ఏదియు లేనప్పుడు, కొనుగోలుదారు సరుకులను అందజేయుమని కోరు వరకు విక్రయదారుకు వాటిని అందజేయవలసిన బాధ్యత ఉండదు.

*అందజేయుట గురించిన నియమములు.*

36. (1) కొనుగోలుదారు సరుకులను తన స్వాధినములోనికి తానే తీసికొనవలెనా విక్రయదారు వాటిని కొనుగోలుదారుకు పంపవలెనా అను విషయము ప్రతి కేసులోను పక్షకారుల మధ్యగల అభివ్యక్తమైన లేక గర్భితమైన కాంట్రాక్టుపై ఆధారపడి యుండును. అట్టి కాంట్రాక్టు ఏదియు లేనప్పుడు, విక్రయించిన సరుకులను విక్రయించు సమయమున అవి ఉన్నచోటనే అందజేయవలసియుండును, విక్రయింపబడుటకై కరారు జరిగిన సరుకులను, విక్రయ కరారు జరిగిన సమయమున అవి ఉన్నచోటనే, లేక అప్పటికి అవి లేనేలేనిచో అవి నిర్మాణము చేయబడు లేక ఉత్పత్తి చేయబడుచోటనే, అందజేయవలసి యుండును.

(2) విక్రయ కాంట్రాక్టు క్రింద విక్రయదారు సరుకులను కొనుగోలుదారుకు పంపవలసి యుండి, వాటిని పంపుటకై గడువు ఏదియు నియతము చేయబడని యెడల విక్రయదారు వాటిని యుక్తమైన గడువు లోపల పంపవలసియుండును.

(3) విక్రయించు సమయమున సరుకులు ఇతర వ్యక్తి స్వాధీనములో ఉన్నయెడల, అట్టి ఇతర వ్యక్తి కొనుగోలు దారు తరపున సరుకులను తాను ఉంచుకొని యున్నట్లు కొనుగోలుదారుకు తెలియజేసిననేతప్ప మరియు అంతవరకు, వాటిని విక్రయదారు కొనుగోలుదారుకు అందజేసినట్లు కాదు:

అయితే, ఈ పరిచ్ఛేదములోని దేదియు సరుకులపై హక్కు కలిగించు ఏదేని దస్తావేజును ఒసగుటకు లేక బదిలీ చేయుటకు భంగము కలిగించదు.

(4) అందజేయుమని అడుగుటగాని, అందజేయజూపుటగాని, యుక్తమైన వేళలో జరిగిన నేతప్ప ప్రభావము లేనిదిగా ఎంచబడవచును. యుక్తమైన వేళ ఏది అనునది సంగతిని గురించిన ప్రశ్న అగును.

(5) అన్యథా కరారు చేసికొని యుండిననేతప్ప, సరుకులను అందజేయదగు స్థితిలో ఉంచుటకగు ఖర్చులను, అనుషంగికమగు ఖర్చులను విక్రయదారు భరించవలెను.

**సరియైన పరిమాణములో అందజేయకుండుట.**

37. (1) విక్రయించుటకై కాంట్రాక్టు చేసికొనిన దానికంటే తక్కువ పరిమాణములో సరుకులను విక్రయదారు కొనుగోలుదారునకు అందజేసిన యెడల, కొనుగోలుదారు వాటిని తీసికొన నిరాకరించవచ్చును. కాని కొనుగోలుదారు అట్లు అందజేయబడిన సరుకులను స్వీకరించినచో అతడు వాటికి కాంట్రాక్టురేటు ప్రకారము చెల్లించవలెను.

(2) విక్రయించుటకై కాంట్రాక్టు చేసికొనినదానికంటె ఎక్కువ పరిమాణములో సరుకులను విక్రయదారు కొనుగోలుదారునకు అందజేసిన యెడల, కొనుగోలుదారు కాంట్రాక్టులో చేరియున్న సరుకులను స్వీకరించి మిగిలినవాటిని తీసికొన నిరాకరించవచ్చును, లేక మొత్తము సరకులను నిరాకరించ వచ్చును. అట్లు అందజేయబడిన సరుకునంతటినీ కొనుగోలుదారు స్వీకరించినచో, అతడు వాటికి కాంట్రాక్టు రేటు ప్రకారము చెల్లించవలెను.

(3) విక్రయించుటకై కాంట్రాక్టు చేసికొనిన సరుకులను కాంట్రాక్టులో లేని వేరొక రకపు సరుకులతో కలిపి విక్రయదారు కొనుగోలుదారుకు అందజేసిన ఎడల, కొనుగోలుదారు కాంట్రాక్టు ప్రకారము ఉన్న సరుకులను స్వీకరించి, మిగిలిన వాటిని తీసికొన నిరాకరించవచ్చును, లేక మొత్తమువరుకులను నిరాకరించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదపు నిబంధనలు ఏదేని వ్యాపార వాడుకకు ప్రత్యేక కరారుకు, లేక పక్షకారుల మధ్య గల వ్యవహార సరళికి లోబడియుండును.

**కిస్తులవారిగా అందజేయుట.**

38. (1) అన్యథా కరారు చేసికొని యుండిననేతప్ప, సరుకుల కొనుగోలుదారు, తనకు కిస్తులవారీగా అందజేయజూపబడిన సరుకులను స్వీకరించనక్కరలేదు.

(2) నిర్దిష్ట కిస్తులలో సరుకులను అందజేయుటకును, వాటికై విడివిడిగా చెల్లించుటకును విక్రయ కాంట్రాక్టు జరిగి యుండి ఒక కిస్తు విషయమునగాని, అంతకెక్కువ కిస్తుల విషయమునగాని, విక్రయదారు సరుకులను అందజేయని యెడం, లేక లోపయుక్తముగ అందజేసిన యెడల, లేదా కొనుగోలుదారు ఒక కిస్తు విషయమునగాని, అంతకెక్కువ కిస్తుల విషయమునగాని సరుకులను స్వీకరించుటకైనను వాటికి మూల్యమును చెల్లించుటకైనను ఉపేక్షించునెడల, లేక నిరాకరించునెడల, కాంట్రాక్టు యొక్క అట్టి భంగము కాంట్రాక్టును మొత్తముగా త్రోసిపుచ్చునట్టి భంగము అగునా లేక కాంట్రాక్టును మొత్తముగా త్రోసిపుచ్చునట్లు పరిగణించు హక్కును కలిగించునదిగా కాక, నష్టపరిహారమును క్లెయిముచేయు హక్కును కలిగించునట్టి వేరువేరు తగిన భంగము అగునా అనునది, ప్రతియొక్క సందర్భములోను, కాంట్రాక్టు నిబంధనలు మరియు కేసుయొక్క పరిస్థితుల ఆధారముగా నిర్ణయించవలసిన ప్రశ్న అగును.

**వాహకునకుగాని వార్ఫుదారునకు గాని అంద జేయుట.**

39. (1) విక్రయ కాంట్రాక్టు ననుసరించి విక్రయదారు సరుకులను కొనుగోలుదారుకు పంపుటకు ప్రాధికారము పొందినయెడల, లేక పంపవలసి యున్నయెడల ఆ సరుకులను కొనుగోలుదారుకు పంపు నిమిత్తమై ఒక వాహకునకు—అతడు కొనుగోలుదారుచే పేర్కొనబడిన వాడైనను, కాకున్నను—అందజేసినచో, లేక సురక్షితముగా ఉంచుట కొరకు ఒక వార్ఫుదారుకు అందజేసినచో ప్రథమ దృష్ట్యా, వాటిని కొనుగోలుదారుకు అందజేసినట్లు భావించబడును.

(2) కొనుగోలుదారు అన్యథా ప్రాధికారము ఇచ్చి యున్ననేతప్ప, విక్రయదారు, సరుకుల స్వభావమును కేసు యొక్క ఇతర పరిస్థితులను దృష్టియందుంచుకొని కొనుగోలుదారు తరపున వాహకునితోగాని వార్ఫుదారునితోగాని యుక్తమగు కాంట్రాక్టు చేసికొనవలెను. విక్రయదారు అట్లు చేయకయుండి, సరుకులు రవాణాలోగాని వార్ఫువారు వద్ద ఉన్నపుడుగాని పోయినచో లేక పాడైపోయినచో వాహకునకుగాని, వార్ఫుదారుకుగాని అందజేయుటను తనకు అందజేసినట్లు పరిగణించుటకు కొనుగోలుదారు నిరాకరించవచ్చును. లేక నష్టపరిహారమునకై విక్రయదారుని బాధ్యుని చేయవచ్చును.

(3) అన్యథా కరారు చేసికొని ఉండిననేతప్ప విక్రయదారు, సరుకులను కొనుగోలుదారుకు సముద్రముపై కూడ రవాణా చేయవలసిన మార్గము ద్వారా, భీమా చేయుట పరిపాటియై యున్న పరిస్థితులలో, పంపినయెడల, అవి సముద్ర మార్గమున రవాణా అగుచున్నపుడు వాటిని భీమా చేయుటకై కొనుగోలుదారుకు వీలుండునట్లు ఆ విషయమున గురించి విక్రయదారు కొనుగోలుదారుకు నోటీసు ఈయవలెను; విక్రయదారు అట్లు చేయనిచో, ఆ సరుకులు అటి సముద్రపు రవాణాలో ఉన్నపుడు వాటి నష్టపూచీ అతనిదే అయియున్నట్లు భావించవలెను.

సుదూర స్థలమున సరుకులను అంద జేసినప్పుడు నష్టపూచి.

40. సరుకుల విక్రయదారు, విక్రయించునప్పుడు అవి ఉన్న స్థలమునకాక మరొక స్థలమున తన నష్టపూచీపైననే వాటిని అందజేయుటకు కరారు చేసికొని నప్పటికిని, సరుకులను రవాణా చేయుటలో ఆవశ్యముగా కలుగు క్షయమును గురించిన ఏదేని నష్టపూచీని, అన్యథా కరారు చేసికొనియుండిననే తప్ప, కొనుగోలుదారే వహించవలెను.

సరుకులను పరీక్షించుటకు కొను గోలు దారుకుగల హక్కు.

41. (1) కొనుగోలుదారు ముందుగా పరీక్షించని సరుకులు అతనికి అందజేయబడిన యెడల, అవి కాంట్రాక్టు కనుగుణముగా ఉన్నవా లేవా అని తెలిసికొనుటకై ఆ సరుకులను పరీక్షించుటకు యుక్తమైన అవకాశము అతనికి ఉండి యుండిననే తప్ప మరియు అంతవరకు అతడు వాటిని స్వీకరించినట్లు భావించరాదు.

(2) అన్యథా కరారు చేసికొనియుండిననే తప్ప, విక్రయదారు సరుకులను కొనుగోలుదారుకు అందజేయజూపి నపుడు అవి కాంట్రాక్టు కనుగుణముగ ఉన్నవా లేవా అని తెలిసికొనుటకై, సరుకులను పరీక్షించుదునని కొనుగోలుదారు కోరిన విూదట, అతనికి యుక్తమైన అవకాశమును విక్రయదారు కలుగజేయవలసి యుండును.

స్వీకారము.

42. సరుకులను స్వీకరించినానని కొనుగోలుదారు విక్రయదారునకు తెలియ జేసినప్పుడు, లేక సరుకులు అతనికి అందియుండి వాటికి సంబంధించి విక్రయదారు యొక్క స్వామిత్వమునకు అసంగతమగునట్టి ఏదేని కార్యమును అతడు చేసినప్పుడు, లేక ఆ సరుకులను అతడు నిరాకరించినట్లు విక్రయదారునకు తెలియజేయకుండ యుక్తమైన గడువు గడిచిపోయిన పిమ్మట వాటిని ఉంచుకొనినప్పుడు, కొనుగోలుదారు వాటిని స్వీకరించినట్లు భావింపబడును.

నిరాకరించిన సరుకులను కొనుగోలుదారు వాపసు చేయ నక్కరలేదు.

43. అన్యథా కరారు చేసికొనియుండిననే తప్ప, కొనుగోలుదారుకు సరుకులను అందజేసినపుడు, అతడు వాటిని నిరాకరించు హక్కు కలిగియుండి అట్లు నిరాకరించిన యెడల, అతడు వాటిని విక్రయదారుకు వాపసు చేయనక్కరలేదు. అతడు వాటిని స్వీకరించుటకు నిరాకరించినట్లు విక్రయదారునకు తెలియజేసినచో చాలును.

సరుకులను తీసికొనుటకు ఉపేక్షించి నందుకు, లేక నిరాకరించి నందుకు కొనుగోలుదారు బాధ్యత.

44. విక్రయదారు సరుకులను అందజేయుటకు సిద్ధముగను, సుముఖముగను ఉండి వాటిని తీసికొనుమని కొనుగోలుదారును కోరినపుడు, అట్లు కోరిన పిమ్మట యుక్తమైన గడువు లోపల కొనుగోలుదారు ఆ సరుకులను తీసికొననిచో, అతడు ఆ సరుకులను తీసికొనుటకు ఉపేక్షించినందు వలన లేక నిరాకరించినందువలన కలిగిన ఏదేని నష్టమునకు, మరియు ఆ సరుకులను జాగ్రత్త చేయుటకును, సురక్షితముగా ఉంచుటకును అయిన యుక్తమైన ఖర్చును భరించుటకు కూడ బాధ్యుడై యుండును.

అయితే, కొనుగోలుదారు సరుకులను తీసికొనుటకు ఉపేక్షించినందువలన, లేక నిరాకరించినందువలన అతడ కాంట్రాక్టును త్రోసి పుచ్చినట్లగునెడల, ఈ పరిచ్ఛేదములోనిదేదియు విక్రయదారుకు ఉండు హక్కులకు భంగము కలిగించదు.

## అధ్యాయము—V

## చెల్లింపు పొందని విక్రయదారునకు సరుకులపై గల హక్కులు

"చెల్లింపు పొందని విక్రయదారు" నిర్వచనము.

45. (1) ఈ చట్టము భావములో క్రింది సందర్భములలో సరుకుల విక్రయదారు "చెల్లింపు పొందని విక్రయదారు" గా భావించబడును——

(ఏ) మూల్యమును పూర్తిగా చెల్లించబడనప్పుడు, లేక చెల్లింపజూపబడనప్పుడు.

(బీ) వినిమయపత్రముగాని ఇతర పరక్రామ్య పత్రముగాని షరతుగల చెల్లింపుగ స్వీకరింపబడియుండి, ఆ పత్రము అనాదరింపబడిన కారణముగ గాని అన్యథాగాని, ఆ షరతు నెరవేరనప్పుడు.

(2) ఈ అధ్యాయములో 'విక్రయదారు' అను పద పరిధియందు విక్రయదారు స్థానములో ఉన్న ఎవరేని వ్యక్తి—ఉదాహరణకు పీటీ వ్రాతతో వహన పత్రమును విక్రయదారు యొక్క ఏజెంటు పొందినపుడు ఆ ఏజెంటు, లేక మూల్యమును తానే చెల్లించిన, లేదా చెల్లించుటకు నేరుగా బాధ్యతవహించిన సరుకు రవాణాకర్త, లేదా ఏజెంటు చేరియుండును.

చెల్లింపు పొందని విక్రయదారునకుగల హక్కులు.

46. (1) సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీ అయినప్పటికిని, ఈ చట్టము యొక్కయు, తత్సమయమున అమలు నందున్న ఏదేని శాసనము యొక్కయు నిబంధనలకు లోబడి, చెల్లింపు పొందని సరుకుల విక్రయదారుకు, అట్టి విక్రయదారుగా శాసనపరమైన ఈ క్రిందిహక్కులు ఉండును—

(ఏ) సరుకులు అతని స్వాధీనములో ఉన్నంత వరకు వాటి మూల్యమునకై వాటిపై ధారణాధికారము;

(బి) సరుకులు అతని స్వాధీనము నుండి పోయిన పిమ్మట, కొనుగోలుదారు దివాలా తీసిన సందర్భములో, సరుకులను రవాణాలో నిలిపివేయు హక్కు;

(సి) ఈ చట్టము ద్వారా పరిమితపరచబడినట్లుగ, మరల విక్రయించు హక్కు.

(2) సరుకుల స్వామ్యము కొనుగోలుదారుకు బదిలీకాని యెడల, చెల్లింపు పొందని విక్రయదారుకు, అతనికిగల ఇతర ప్రత్యుపాయములకు అదనముగ, సరుకులను అందజేయకుండ ఆపియుంచు హక్కు ఉండును. ఈ హక్కు, కొనుగోలుదారుకు స్వామ్యము బదిలీ అయి యుండినచో విక్రయదారుకు సరుకులపై ఉండు ధారణాధికారమునకును, రవాణాలోనే నిలిపి వేయు హక్కునకును సదృశ్యమైనదిగాను, సమవిస్తృతమైనదిగాను ఉండును.

## చెల్లింపు పొందని విక్రయదారుకుగల ధారణాధికారము.

విక్రయదారు నకు గల ధారణాధికారము.

47. (1) ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, చెల్లింపు పొందని సరుకుల విక్రయదారు, ఈ క్రింది సందర్భములలో, అనగా—

(ఏ) అరువును గూర్చిన ఉపబంధన ఏదియు లేకుండ సరుకులను విక్రయించియుండిన యెడల;

(బి) సరుకులు అరువుపై విక్రయించినను అరువు గడువు ముగిసి యుండిన యెడల;

(సి) కొనుగోలుదారు దివాలా తీసిన యెడల;

సరుకులు తన స్వాధీనమునందే ఉన్నచో, వాటి మూల్యము చెల్లింపబడు నంతవరకుగాని, చెల్లింప జూపబడునంత వరకుగాని తన స్వాధీనమునందు వాటిని అట్లే ఉంచుకొనుటకు హక్కు కలిగియుండును.

(2) విక్రయదారు, సరుకులను తన స్వాధీనమునందు కొనుగోలుదారు యొక్క ఏజెంటుగ గాని, ఉపనిహితిగ (బెయిలీగా) గాని కలిగియున్నప్పటికిని, తన ధారణాధికారమును వినియోగించుకొనవచ్చును.

కొంతభాగమును అందజేయుట.

48. చెల్లింపుపొందని విక్రయదారు సరుకులలో కొంత భాగమును అందజేసియుండినయెడల, తన ధారణాధికారమును వదలుకొనుటకు కరారున్నట్లు విదితముచేయు పరిస్థితులలో అట్లు కొంతభాగము అందజేయబడిననే తప్ప, ఆ ధారణాధికారమును అతడు మిగతా సరుకులపై వినియోగించు కొనవచ్చును.

ధారణాధికారము అంతమగుట.

49. (1) చెల్లింపు పొందని సరుకుల విక్రయదారు ——

(ఏ) సరుకులను వ్యయనము చేయు హక్కును తానేఉంచు కొనకుండ, కొనుగోలుదారుకు పంపు నిమిత్తమై ఆ సరుకులను వాహకునకు గాని ఇతర ఉపనిహితి (బెయిలీ) కి గాని తాను అందజేసినప్పుడు,

(బి) కొనుగోలుదారుకు గాని అతని ఏజెంటుకుగాని శాసన సమ్మతముగ సరుకుల స్వాధీనము ప్రాప్తించినప్పుడు,

(సి) వాటి ధారణాధికారమును వదలు కొనినప్పుడు,

సరుకులపై తన ధారణాధికారమును కోల్పోవును.

(2) సరుకులపై ధారణాధికారముగల చెల్లింపు పొందని విక్రయదారు, సరుకుల మూల్యము కొరకై డిక్రీని పొందిన కారణమాత్రముననే తన ధారణాధికారమును కోల్పోవడు.

## రవాణాలో నిలిపివేత.

రవాణాలో నిలిపివేయు హక్కు.

50. ఈ చటము యొక్క నిబంధనలకు లోబడి, సరుకుల కొనుగోలుదారు దివాలా తీసినప్పుడు, సరుకుల స్వాధీనము వదలుకొన్నట్టి చెల్లింపు పొందని విక్రయదారుకు వాటిని రవాణాలో నిలిపి వేయుటకు హక్కు వుండును, అనగా అవి రవాణాలో ఉన్నంతవరకు అతడు ఆ సరుకులను తిరిగి స్వాధీనము చేసికొనవచ్చును; మరియు వాటికి మూల్యము చెల్లింపబడువరకు, లేక చెల్లింపజూపబడు వరకు వాటిని అట్లే నిలిపి ఉంచుకొన వచ్చును.

రవాణా కాలావధి

51. (1) సరుకులను కొనుగోలుదారుకు పంపుటకై వాహకునకు గాని, ఇతర ఉపనిహితి (బెయిలీ)కి గాని అందజేసినప్పటి నుండి, కొనుగోలుదారు లేక ఆ విషయమున అతని ఏజెంటు అట్టి వాహకుని నుండి, లేక ఇతర ఉపనిహితి (బెయిలీ) నుండి వాటిని తీసికొనువరకు అవి రవాణాలోనున్నట్లు భావించబడును.

(2) నియత గమ్య స్థానమునకు సరుకులు చేరుటకు పూర్వమే కొనుగోలుదారుగాని ఆ విషయమున అతని ఏజెంటు గాని వాటిని పుచ్చుకొనినచో రవాణా అంతమగును.

(3) నియత గమ్యస్థానమునకు సరుకులు చేరిన పిమ్మట, వాటి వాహకుడు లేక ఇతర బెయిలీ, కొనుగోలుదారుకు గాని అతని ఏజెంటుకు గాని అతని తరపున తాను ఆ సరుకులను ఉంచుకొనియున్నట్లు తెలియజేసి అట్టి కొనుగోలుదారు యొక్క లేక అతని ఏజెంటు యొక్క ఉపనిహితి ( బెయిలీ ) గా వాటిని తన స్వాధీనములో ఉంచుకొనియున్నచో, రవాణా అంతమగును; మరియు సరుకులను మరొక గమ్యస్థానమునకు చేర వేయవలెనని కొనుగోలుదారు సూచించియున్నను అది ముఖ్యముకాదు.

(4) కొనుగోలుదారు సరుకులను తీసికొన నిరాకరించియుండి, అవి వాహకుని, లేక ఇతర ఉపనిహితి (బెయిలీ) స్వాధీనమునందే యున్నచో, విక్రయదారు వాటిని వాపసు తీసికొన నిరాకరించినప్పటికిని రవాణా అంతమైనట్లు భావింప బడును.

(5) సరుకులను కొనుగోలుదారు తాను కిరాయకు తీసికొనిన ఓడకు అందజేసినప్పుడు, వాటిని మాస్టరు తన స్వాధీనములో ఉంచుకొనుట వాహకుడుగానా లేక కొనుగోలుదారు యొక్క ఏజెంటుగానా అనునది ప్రత్యేకసందర్భపు పరిస్థితులపై ఆధారపడియుండెడు ప్రశ్న.

(6) వాహకుడు గాని ఇతర ఉపనిహితి (బెయిలీ) గాని కొనుగోలుదారుకైనను ఆ విషయమున అతని ఏజెంటుకైనను సరుకులను అందజేయుటకు అక్రమముగా నిరాకరించిన యెడల, రవాణా అంతమైనట్లు భావింప బడును.

(7) కొనుగోలుదారుకైనను, ఆ విషయమున అతని ఏజెంటుకైనను సరుకులలో కొంత భాగమును అందజేసిన యెడల, మొత్తము సరుకులను స్వాధీనపరచుటకు కరారున్నట్లు విదితము చేయు పరిస్థితులలో అట్లు కొంతభాగమును అందజేసిననే తప్ప, మిగతా సరుకులను రవాణాలో నిలిపి వేయ వచ్చును.

రవాణాలో ఎట్లు నిలిపి వేయ వచ్చును.

52. (1) చెల్లింపు పొందని విక్రయదారు సరుకులను వాస్తవముగా తన స్వాధీనములోనికి తీసికొనుటద్వారా గాని, సరుకులు స్వాధీనములో నున్నట్టి వాహకునికి, లేక యితర ఉపనిహితి (బెయిలీ) కి తన క్లెయిమును గూర్చి నోటీసు నిచ్చుట ద్వారా గాని, రవాణాలో నిలిపివేయుటకై తనకు గల హక్కును వినియోగించుకొన వచ్చును. అట్టి నోటీసును, సరుకులను వాస్తవముగా తన స్వాధీనములో కలిగి ఉన్నట్టి వ్యక్తికిగాని, అతని యజమానికి గాని ఈయవచ్చును, యజమానికి నోటీసు ఇచ్చిన సందర్భములో, అది సరియైనదగుటకు, కొనుగోలుదారుకు సరుకులనందజేయకుండ నివారించుటకై తగిన కార్యతత్పరతతో ఆ యజమాని తన సేవకులకుగాని ఏజెంటుకు గాని ఆ విషయమును సకాలములో తెలియజేయుటకు అతనికి వీలుండునట్టి సమయమునను, అట్టి పరిస్థితులలోను అట్టి నోటీసును ఈయవలెను.

(2) సరుకులు స్వాధీనములోకలిగియున్నట్టి వాహకునకు గాని, ఇతర ఉపనిహితి (బెయిలీ)కి గాని విక్రయదారు వాటిని రవాణాలో నిలిపియుంచవలసినదని నోటీసు ఇచ్చినప్పుడు, ఆ వాహకుడు లేక ఉపనిహితి ( బెయిలీ) సరుకులను విక్రయదారుకు గాని, అతని ఆదేశముననుసరించిగాని తిరిగి అందజేయ వలెను. అట్లు తిరిగి అందజేయుటకగు ఖర్చులను విక్రయదారు భరించవలెను.

## కొనుగోలుదారు మరియు విక్రయదారు చేయు బదలాయింపు

కొనుగోలుదారు అనువిక్రయము చేయుట లేక కుదువపెట్టుట వలన కలుగు ప్రభావము.

53. (1) కొనుగోలుదారు సరుకులను విక్రయించినందువలనగాని, ఇతర వ్యయనము చేసినందువలనగాని అందుకు విక్రయదారు సమ్మతించి యుండిననే తప్ప, ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, చెల్లింపు పొందని విక్రయదారుకు గల ధారణాధికారమునకు గాని, రవాణాలో నిలిపివేయు హక్కునకు గాని, భంగము కలుగదు :

అయితే, సరుకులపై హక్కు కలిగించు దస్తావేజు సరుకుల యొక్క కొనుగోలుదారుగ లేక సొంతదారుగ ఏ వ్యక్తికైనను ఈయబడి లేక శాసన సమ్మతముగా బదిలీ చేయబడి, ఆ వ్యక్తి ఆ దస్తావేజును సద్భావముతోను, ప్రతిఫల మిచ్చియు తీసికొనునట్టి మరొక వ్యక్తికి బదిలీ చేసిన యెడల, కడపట పేర్కొనబడిన బదలాయింపు విక్రయ రూపమున చేయబడినదైనచో, చెల్లింపు పొందని విక్రయదారు యొక్క ధారణాధికారము లేక రవాణాలో నిలిపివేయు హక్కు విఫల మగును. మరియు కడపట పేర్కొనబడినట్టి బదలాయింపు కుదువ రూపమున గాని, మూల్యార్థమైన ఇతర వ్యయన రూపమున గాని చేయబడినదైనచో, చెల్లింపు పొందని విక్రయదారు తన ధారణాధికారమును లేక రవాణాలో నిలిపి వేయు హక్కును బదలాయింపు దారుని హక్కులకు లోబడి మాత్రమే వినియోగించగలడు.

(2) బదలాయింపు కుదువ రూపమున చేయబడినదైనయెడల, ఆ కుదువ ద్వారా హామీగా చేకూరిన మొత్తమును, కుదువదారు వద్ద కొనుగోలుదారు ఉంచినట్టియు ఆ కొనుగోలుదారుపై చర్య తీసుకొనుటకు లభ్యమగు నట్టియు ఏవేని అతని ఇతర సరుకులు లేక సెక్యూరిటీల నుండి సాధ్యమైనంత మేరకు మొదట, వసూలు చేసుకొనుమని కుదువదారును చెల్లింపుపొందని విక్రయదారు కోరవచ్చును.

54. (1) చెల్లింపుపొందని విక్రయదారు తన ధారణాధికారమును గాని, రవాణాలో నిలిపివేయు హక్కును గాని వినియోగించినంత మాత్రమున, ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, అతడు విక్రయ కాంట్రాక్టును త్రోసి వేసినట్లు కాదు. ధారణాధికారము వలన గాని రవాణాలో నిలిపి వేయు హక్కువలనగాని విక్రయము సాధారణ ముగా త్రోసివేయబడ కుండుట.

(2) సరుకులు నశించు స్వభావము కలవైన యెడల, లేక తనకుగల ధారణాధికారమును గాని, రవాణాలో నిలిపివేయు హక్కును గాని వినియోగించిన చెల్లింపుపొందని విక్రయదారు ఆ సరుకులను తిరిగి విక్రయించు ఉద్దేశము తనకు కలదని కొనుగోలుదారుకు నోటీసు ఇచ్చిన యెడల, యుక్తమైన గడువు లోపల కొనుగోలుదారు మూల్యమును చెల్లించనిచో, లేక చెల్లింపజూపనిచో, చెల్లింపుపొందని విక్రయదారు యుక్తమైన గడువు లోపల వాటిని తిరిగి విక్రయించి, మొదటి కొనుగోలుదారు చేసిన కాంట్రాక్టు భంగము వలన కలిగిన ఏదేని నష్టమునకు పరిహారమును అతని నుండి వసూలు చేయ వచ్చును; కాని తిరిగి విక్రయించినందువలన వచ్చిన ఏదేని లాభమునుపొందుటకు కొనుగోలు దారుకు హక్కు ఉండదు. అట్లు నోటీసు ఈయనిచో, చెల్లింపుపొందని విక్రయదారుకు అట్టి నష్టపరిహారమును వసూలు చేయు హక్కు ఉండదు, కాగా తిరిగి విక్రయించినందువలన ఏదేని లాభము వచ్చినచో దానిని పొందుటకు కొనుగోలు దారుకు హక్కు ఉండును.

(3) తనకుగల ధారణాధికారమును గాని, రవాణాలో నిలిపివేయు హక్కును గాని వినియోగించిన చెల్లింపు పొందని విక్రయదారు సరుకులను తిరిగి విక్రయించినయెడల, ఆ కొనుగోలుదారు అట్లు తిరిగి విక్రయించుటను గూర్చి మొదటి కొనుగోలు దారునకు నోటీసు ఈయబడనప్పటికిని, మొదటి కొనుగోలుదారుకు విరుద్ధముగ ఆ సరుకులకు సక్రమమైన హక్కు మూలమును పొందును.

(4) కొనుగోలుదారు వ్యతిక్రమము జరుపుచో విక్రయదారు తిరిగి విక్రయించు హక్కును అభివ్యక్తముగ ఉంచుకొనియుండి, కొనుగోలుదారు వ్యతిక్రమము జరిపిన మీదట సరుకులను తిరిగి విక్రయించిన యెడల, నష్టపరిహారము కొరకై విక్రయదారుకు గల ఏదేని క్లెయిముకు భంగము వాటిల్లకుండ, మొదటి కాంట్రాక్టు త్రోసివేయబడినదగును.

## అధ్యాయము—VI

### కాంట్రాక్టు భంగమునకు దావాలు.

౫౫. (1) విక్రయ కాంట్రాక్టు క్రింద సరుకుల స్వామ్యము కొనుగోలు దారుకు బదిలీ అయియుండి, కొనుగోలు దారు కాంట్రాకు నిబంధనలననుసరించి సరుకుల మూల్యమును చెల్లించుటను అక్రమముగా ఉపేక్షచేసినయెడల, లేక నిరాకరించిన యెడల, విక్రయదారు సరుకుల మూల్యముకొరకు అతనిపై దావా వేయవచ్చును. మూల్యము కొరకు దావా.

(2) సరుకులను అందజేయుటతో నిమిత్తము లేకుండ, విక్రయ కాంట్రాక్టు క్రింద ఒక నిశ్చిత దినమున మూల్యమును చెల్లింపవలసియుండి, కొనుగోలుదారు అట్టి మూల్యమును చెల్లించుటను అక్రమముగా ఉపేక్షచేసినయెడల, లేక నిరాకరించినయెడల, సరుకుల స్వామ్యము బదిలీ కాకున్నప్పటికిని, సరుకులు కాంట్రాక్టుకొరకు వినియోగింపబడనప్పటికిని, విక్రయదారు మూల్యము కొరకు దావా వేయవచ్చును.

56. కొనుగోలుదారు సరుకులను స్వీకరించుటను, మూల్యమును చెల్లించుటను అక్రమముగా ఉపేక్షించినయెడల, లేక నిరాకరించినయెడల, అట్లు స్వీకరించనందుకై విక్రయదారు అతనిపై నష్టపరిహారమునకు దావా వేయవచ్చును. స్వీకరించనప్పుడు నష్ట పరిహారము.

57. కొనుగోలుదారుకు సరుకులను అందజేయుటను విక్రయదారు, అక్రమముగా ఉపేక్షించినయెడల లేక నిరాకరించిన యెడల, అట్లు అందజేయనందుకై విక్రయదారుపై కొనుగోలుదారు నష్టపరిహారమునకు దావా వేయవచ్చును. అందజేయనప్పుడు నష్టపరిహారము.

58. నిర్దిష్టమైన లేక నిశ్చితమైన సరుకులను అందజేయుటకైన కాంట్రాక్టును భంగపరచినందుకు తేబడిన ఏదేని దావాలో, వాది దరఖాస్తు పెట్టకొనినమీదట న్యాయస్థానమునకు సబబని తోచినచో, అది, నిర్దిష్టపరిహార చట్టము, 1877 (1877 లోని 1వ చట్టము) లోని అధ్యాయము–II యొక్క నిబంధనలకు లోబడి, నష్టపరిహారమును చెల్లించి సరుకులను ఉంచుకొనుటకై ప్రతివాదికి అవకాశము నీయకుండ, కాంట్రాక్టును నిర్దిష్టముగ నిర్వర్తించవలెనని డిక్రీద్వారా ఆదేశించవచ్చును. డిక్రీ బేషరతుగ ఉండవచ్చును, లేక నష్టపరిహారమును, మూల్యము చెల్లించుటను, లేక ఇతర విషయములను గూర్చి న్యాయస్థానము న్యాయమని భావించునట్టి నిబంధనలకును, షరతులకును లోబడి ఉండవచ్చును: డిక్రీకి పూర్వము ఎప్పుడైనను వాది దరఖాస్తు పెట్టుకొనవచ్చును. నిర్దిష్ట నిర్వర్తనము

వారంటీని భంగముచేసినపుడు ప్రత్యుపాయము.

59. (1) విక్రయదారు వారంటీని భంగము చేసినయెడల, లేక విక్రయదారు ఒక షరతును భంగము చేసినను, దానిని వారంటీ భంగముగ కొనుగోలుదారు పరిగణించుటకు ఎన్నుకొనిన యెడల, లేక అట్లు పరిగణింపవలసి వచ్చిన యెడల, అట్టి వారంటీయొక్క భంగము కారణమున మాత్రమే ఆ సరుకులను తీసికొన నిరాకరించుటకు కొనుగోలుదారుకు హక్కు ఉండదు, కాని అతడు—

(ఏ) వారంటీయొక్క భంగము జరిగినందున మూల్యమును తగ్గించవలసినదనిగాని పూర్తిగా రద్దు చేయవలసినదనిగాని విక్రయదారును కోరవచ్చును, లేక

(బీ) వారంటీని భంగపరచినందుకు విక్రయదారుపై నష్టపరిహారమునకు దావా వేయవచ్చును.

(2) వారంటీ భంగము జరిగినందున మూల్యమును తగ్గించుమని లేక పూర్తిగా రద్దుచేయుమని కొనుగోలుదారు కోరెనను సంగతి, అతడు అదనపు నష్టమునకు గురియైనచో అదే వారంటీయొక్క భంగమునకై అతనిని దావావేయకుండ నివారించదు.

గడువుతేదీకి పూర్వమే కాంట్రాక్టును త్రోసిపుచ్చుట.

60. విక్రయ కాంట్రాక్టు పక్షకారు లిరువురిలో ఎవరైనను, సరుకులను అందజేయవలసియున్న తేదీకి పూర్వమే కాంట్రాక్టును త్రోసిపుచ్చినయెడల, ఆ రెండవ పక్షకారు కాంట్రాక్టు యధాస్థితిలో ఉన్నట్లు పరిగణించి సరుకులు అందజేయవలసిన తేదీవరకు వేచియుండవచ్చును, లేక కాంట్రాక్టు త్రోసి వేయబడినట్లు పరిగణించి దాని భంగమునకై నష్టపరిహారముకొరకు దావా వేయవచ్చును.

నష్టపరిహారముగా వడ్డీ మరియు ప్రత్యేక నష్టపరిహారము.

61. (1) శాసనానుసారము వడ్డీగాని, ప్రత్యేక నష్టపరిహారముగాని వసూలు చేయదగి యున్నచో, వడ్డీనిగాని ప్రత్యేక నష్టపరిహారమును గాని వసూలు చేయుటకైనను, చెల్లించిన డబ్బుకు ప్రతిఫలము ఈయబడని యెడల, ఆ డబ్బును తిరిగి వసూలు చేయుటకైనను, విక్రయదారుకు లేక కొనుగోలుదారుకు గల హక్కునకు ఈ చట ములోని దేదియు భంగము కలిగించదు.

(2) తద్విరుద్ధమైన కాంట్రాక్టు లేనియెడల, మూల్యము మొత్తముపై—

(ఏ) మూల్యము మొత్తము కొరకై విక్రయదారు చేసిన దావాలో,— సరుకులు యీయజూపబడిన తేదీ నుండిగాని, మూల్యము చెల్లించవలసియున్న తేదీనుండి గాని, అట్టి విక్రయదారుకు

(బీ) విక్రయదారు కాంట్రాక్టును భంగపరచిన సందర్భములో మూల్యము వాపసుకై కొనుగోలుదారు వేసిన దావాలో,—చెల్లింపు చేయబడిన తేదీనుండి అట్టి కొనుగోలుదారుకు

న్యాయ స్థానము సబబని తలచు రేటు చొప్పున వడ్డీ ఇప్పించవచ్చును.

## అధ్యాయము—VII

### వివిధ విషయములు.

గర్భితమైన నిబంధనలను షరతులను మినహాయించుట.

62. శాసనముయొక్క అంతర్నిహిత భావమునుబట్టి విక్రయ కాంట్రాక్టు క్రింద ఏదేని హక్కు, కర్తవ్యము, లేక బాధ్యత ఉత్పన్నమగునెడల, దానిని, పక్షకారుల మధ్యగల అభివ్యక్తమైన కరారుగాని, వారి మధ్యగల వ్యవహార సరళి గాని, లేక కాంట్రాక్టు పక్షకారు లిరువురికిని పాటించుట తప్పనిసరియైన వాడుక ఉన్నచో అట్టి వాడుకగాని, లేకుండ చేయవచ్చును లేక మార్పుచేయవచ్చును.

యుక్తమైన గడువు అనునది సంగతిని గురించిన ప్రశ్న.

63. ఈ చట్టములో యుక్తమైన గడువును గూర్చి ఏదేని నిర్దేశము ఉన్నయెడల, ఎంత గడువు యుక్తమైన దనునది సంగతిని గురించిన ప్రశ్న అగును.

వేలముద్వారా విక్రయము.

64. వేలముద్వారా విక్రయము జరుగు సందర్భములో.—

(1) సరుకులను లాట్లుగ విక్రయమునకు పెట్టినయెడల, ప్రతియొక లాటు ప్రథమ దృష్ట్యా ఒక ప్రత్యేక విక్రయ కాంట్రాక్టుకు విషయ—వస్తువైనట్లు భావించవలెను.

(2) వేలందారు సుత్తిని చరచిగాని, రివాజైన ఇతర రీతిగాగాని విక్రయము పూర్తియైనట్లు తెలియజేసినప్పుడు విక్రయము పూర్తియగును. అట్లు తెలియజేయనంతవరకు ఏ పాటదారైనను తనుపాటను ఉపసంహరించుకొనవచ్చును.

(3) వేలముపాడు హక్కును విక్రయదారుకుగాని, అతని తరపున ఎవరికైననుగాని అభివ్యక్తముగ ప్రత్యేకించవచ్చును. మరియు అట్టి హక్కును అట్లు అభివ్యక్తముగ ప్రత్యేకించినయెడల, విక్రయదారుగాని, అతని తరపున ఎవరేని ఒక వ్యక్తిగాని, ఇందు ఇటుపిమ్మటగల నిబంధనలకు లోబడి, వేలము పాడవచ్చును; అన్యథా, అట్లు చేయరాదు.

(4) విక్రయదారు తరపున వేలములో పాటపాడుటకుగల హక్కునకు లోబడి విక్రయము జరుగునని అధిసూచించబడనియెడల, అట్టి విక్రయములో విక్రయదారు స్వయముగ వేలములో పాటపాడుట లేక ఎవరేని వ్యక్తిని అందుకు నియోగించుటగాని, వేలందారు ఎరిగియుండియే విక్రయదారునుండి లేక అట్టి ఎవరేని వ్యక్తినుండి ఏదేని వేలము పాటను అంగీకరించుటగాని, శాసన సమ్మతముకాదు, ఈ నియమును ఉల్లంఘించుచు జరిపిన ఏదేని విక్రయమును కపటపూర్వకమైనదిగా కొనుగోలుదారు పరిగణించవచ్చును.

(5) కనీసపు మూల్యమునకుగాని, సర్కారు పాటకుగాని లోబడి విక్రయము జరుపబడునని అధిసూచించవచ్చును.

(6) మూల్యమును పెంచుటకై విక్రయదారు బూటకపు వేలముపాటను పాడినచో, కొనుగోలుదారు అభిమతమునుబట్టి విక్రయము ప్రభావశూన్య మొనర్చదగినదై యుండును.

**విక్రయ కాంట్రాక్టులో, పెంచబడిన లేక తగ్గించబడిన పన్నుల మొత్తమును కలుపవలసి యుండుట లేక తగ్గించవలసి యుండుట.**

64.— ఏ. (1) ఏదేని సరుకుల విక్రయము, లేక కొనుగోలు కొరకు ఏదేని కాంట్రాక్టు చేసికొనిన సమయమున, ఆసరకులు పన్ను విధింపదగనివై యున్నయెడల పన్ను చెల్లింపును గూర్చి ఎట్టి ఉపబంధన లేకుండ, ఏదేని కాంట్రాక్టు జరిగి, లేక ఆ సమయమున అవి పన్ను విధింపదగినవై యున్నయెడల పన్ను చెల్లించినట్టి సరుకుల విక్రయము, లేక కొనుగోలు కొరకు ఏదేని కాంట్రాక్టు జరిగి, ఆ పిమ్మట ఆ సరుకుల విషయమున ఉపరిచ్ఛేదము (2)లో వివరింపబడిన స్వభావముగల పన్ను విధింపబడునెడల, హెచ్చింపబడు నెడల, తగ్గింపబడునెడల లేక మాఫీ చేయబడునెడల, కాంట్రాక్టు నిబంధనలను బట్టి వేరే ఉద్దేశము గోచరించిననే తప్ప,—

(ఏ) అట్టి విధింపువలన, లేక సందర్భాను సారముగ హెచ్చింపువలన, ఆ పన్నును, లేక హెచ్చింపు పన్నును, లేక అట్టి పన్నులో కొంత భాగమును చెల్లించినచో, లేదా చెల్లించవలసియున్నచో, అట్టి పన్ను, లేక పన్ను హెచ్చింపు విషయమున చెల్లించిన లేదా చెల్లించవలసియున్న మొత్తమునకు సమానమైన మొత్తమును విక్రయదారు కాంట్రాక్టులోని మూల్యములో చేర్చవచ్చును ; అట్లు చేర్చిన మొత్తము యొక్క చెల్లింపునకును, అందుకై దావా వేసి రాబట్టుకొనుటకును అతనికి హక్కు ఉండును, మరియు

(బీ) అట్టి తగ్గింపు వలన లేక, సందర్భానుసారముగ, మాఫీ వలన తగ్గిన పన్నును మాత్రమే చెల్లించినచో, లేదా చెల్లించవలసియున్నచో, లేక పన్ను ఏదియు చెల్లించనిచో లేదా చెల్లించవలసియుండనిచో, తగ్గింపబడిన ఆ పన్నుకు, లేక మాఫీ చేయబడిన ఆ పన్నుకు సమానమైన మొత్తమును కొనుగోలుదారు కాంట్రాక్టులోని మూల్యము నుండి తగ్గించవచ్చును; అట్లు తగ్గించిన మొత్తమును చెల్లించుటకుగాని దానికై లేక దాని విషయమునగాని అతడు దావాకు గురికారాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు ఈ క్రింది పన్నులకు వర్తించును, అవేవనగా—

(ఏ) సరకులపై ఏదేని కస్టమ్స్ లేక ఎక్సైజు సుంకము ;

(బీ) సరుకుల విక్రయము లేక కొనుగోలుపై ఏదేని పన్ను.

65. (రద్దు చేయుబడినది.)

**వ్యావృత్తులు.**

66. (1) ఈ చట్టములో నైనను, ఈ చట్టము ద్వారా రద్దుచేసిన దేనిలోనైనను ఉన్నదేదియు—

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము, అదివరకే ఆర్జింపబడిన, ప్రాప్తించిన లేదా ఏర్పడిన, ఏదేని హక్కు, హక్కుమూలము, హితము, బాధ్యత, లేదా దాయిత్వమునకు; లేక

(బీ) ఏదేని అట్టి హక్కు, హక్కుమూలము, హితము, బాధ్యత లేక దాయిత్వమును గూర్చిన ఏదేని శాసనిక చర్యలకు, లేక ప్రత్యుపాయమునకు, లేక

(సీ) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేసిన లేదా అనుభవించిన దేనికైనను, లేక

(డీ) ఈ చట్టముద్వారా అభివ్యక్తముగ రద్దు చేయబడనిదై సరకుల విక్రయమునకు సంబంధించిన ఏదేని శాసనమునకు; లేక

(ఈ) ఈ చట్టమునకు అసంగతముగలేని ఏదేని శాసన నియమమునకు;

భంగము కలిగించదు, లేక భంగము కలిగించునట్లు భావింపబడరాదు.

(2) ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, సరుకుల విక్రయ కాంట్రాక్టుకు సంబంధించిన దివాలా విషయక నియమములు అట్టి విక్రయములకు వర్తించుచుండును.

(3) విక్రయ కాంట్రాక్టులకు సంబంధించినట్టి ఈ చట్టముయొక్క నిబంధనలు, విక్రయ కాంట్రాక్టు రూపమున ఉండి, తాకట్టు, కుదువ, ప్రభారము లేక ఇతర హామీగా అమలు అగుటకు ఉద్దేశింపబడిన ఏ వ్యవహారమునకైనను వర్తించవు.